
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 8 ఆగస్టు 2025 పేజీలు : 10






3

## ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు
# అందుతున్నాయా?

- రోగులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- త్వరితగతిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి
- తుంగతుర్తి ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## సీజనల్ వ్యాధులపై
# అప్రమత్తత

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మూడు రోజులకు మించి జ్వరంతో బాధపడుతున్నట్లయితే తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె గుడిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.



2



## చట్టాలను... రైతుకు చుట్టాలను
# చేసేందుకే
# లీఫ్స్ సంస్థ కృషి

వార్త 2లో

రైతు మేలు కోసం ఏర్పడిన చట్టాలు రైతుకు తెలియడం లేదని, రైతు చట్టాలను రైతుకు చుట్టం చేసేందుకే లీఫ్స్ సంస్థ ప్రయత్నిస్తుందని రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. సాగు న్యాయ యాత్రలో భాగంగా గురువారం పట్టణంలోని స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర భారతంలో రైతు సంక్షేమం కోసం 174 చట్టాలు ఉన్నాయన్నారు.



2

## దేశంలో అతిపెద్ద కుటీర పరిశ్రమ చేనేత



## పల్లె నిద్రలో భాగంగా
# కలెక్టర్ నిద్ర

మార్నింగ్ వాకింగ్లో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుకున్నా కలెక్టర్ హనుమంతరావు



వార్త 2లో

# చట్టాలను... రైతుకు చుట్టాలను చేసేందుకే లీఫ్స్ సంస్థ కృషి

### వెయ్యి గ్రామాలు... లక్ష రైతులు లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్త పర్యటన

### – రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్

**మిర్యాలగూడ, ఆగస్టు 07,(ప్రజాజ్యోతి):**



రైతు మేలు కోసం ఏర్పడిన చట్టాలు రైతుకు తెలియడం లేదని, రైతు చట్టాలను రైతుకు చుట్టం చేసేందుకే లీప్స్ సంస్థ ప్రయత్నిస్తుందని రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. సాగు న్యాయ యాత్రలో భాగంగా గురువారం పట్టణంలోని స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర భారతంలో రైతు సంక్షేమం కోసం 174 చట్టాలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టం తీసుకురాగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భూభారత చట్టం తీసుకువచ్చిందన్నారు. ఇన్ని చట్టాలు ఉన్న రైతులకు వాటిపై అవగాహన లేకుండా ఉందన్నారు. రైతు కోసం ఏర్పాటైన చట్టాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు లీప్స్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి గ్రామాలు లక్ష రైతులు అనే లక్ష్యంతో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన రైతులకు అవగాహన కల్పించి చట్టాలను రైతులకు చేరువు చేయటమే ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం ద్వారా ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సాదా బైనమాలు,గెట్ల పంచాయతీలు భూ సర్వేలు తదితరుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయన్నారు. రికార్డులో ఉన్న వారందరికీ పట్టాలు పాస్ పుస్తకాలు వస్తాయన్నారు. సర్వే నెంబర్ స్థానంలో భూదార్ నెంబర్ వస్తుందన్నారు. సమస్య ఏదైనా చట్టం ద్వారా పరిష్కరించుకునే అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భూభారతి చట్టం ద్వారా త్వరితగతిన సమస్యలన్నీ పరిష్కారం కానున్నట్లు తెలిపారు. రైతు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న లీప్స్ సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఓ ఎస్ డి హరి వెంకట ప్రసాద్, భూధాన్ బోర్డ్ మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, లిప్స్ సంస్థ ప్రతినిధులు న్యాయవాదులు అభిలాష్, జీవన్, మల్లేష్, ప్రవీణ్, సందీప్ లు భూమి సమస్యలు, సాగునీటి, విత్తనం పంట రుణాలు, పంటల భీమా, మార్కెట్ కు సంబంధించిన చట్టపరమైన వివరాలను స్పష్టంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్, మిర్యాలగూడ ఏ డి ఏ సైదానాయక్, వేములపల్లి ఏవో కిషోర్, అడవిదేవులపల్లి ఏవో సరిత, ఆఫ్రిన్ గోపి రమేష్ సైదులు ప్రియాంక లావణ్య పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, జోహార్ భిక్షమాచారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నిద్రలో భాగంగా దూదివేంకటపురంలో కలెక్టర్ నిద్ర

### మార్నింగ్ వాకింగ్లో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుకున్నా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ఆగస్టు 07(ప్రజాజ్యోతి న్యూస్):**

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే మార్నింగ్ వాక్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. గురువా రం ఉదయం 6 గంటల నుండి కలెక్టర్ గ్రామంలోని కాలనీలోని ఇంటి ఇంటికి వెళ్లి గ్రామస్థులతో మాట్లాడుతూ, వారి సమస్యలను తెలుసుకుంటూ తిరగడం జరిగింది. గ్రామంలో క్షేత్రస్థాయిలో తిరిగితేనే వారి యొక్క సమస్యలు తెలుస్తాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడం జరుగుతుందని,జిల్లా అధికారులందరూ రావడం జరిగిందన్నారు. గ్రామంలో గ్రామపంచాయతీ భవనం మంచిగా ఉందన్నారు.గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడం లేదని గ్రామస్తులు తెలుపగా,ఆర్టీసీ డిఎం కి ఫోన్ చేసి మాట్లాడటంతో గ్రామానికి బస్సు పంపించారు. గ్రామానికి ఈరోజు బస్సు రావడంతో కలెక్టర్ తో పాటు గ్రామస్థులు ప్రయాణించారు. ఈ రోజు నుండి గ్రామానికి రెండు సార్లు బస్సు సర్వీసు వస్తుంది అని చెప్పారు.గ్రామంలో ప్రధాన దారి పై డ్రైనేజీ సౌకర్యం సరిగా లేకపోవడంతో వర్షం కురిసినప్పుడు వరద ఇంట్లోకి వస్తుంది అని గ్రామస్తులు తెలుపడంతో వెంటనే డ్రైనేజీ పనులు చేపట్టాలని ,సిసి రోడ్లు లేని కాలనీలో సిసి రోడ్డు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

వైకుంఠధామకు బాట లేదని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి రాగా పరిష్కరించడం జరుగుతుందని ఉన్నారు.అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాని వారు ఎవరైనా ఉంటే మీ సేవ సెంటర్ లో అప్లై చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జరుగుతున్న ఇండ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం తరుపున ఇంటి నిర్మాణానికి ఇసుక ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. మేస్త్రీ లకు కూడా ఇంటి నిర్మాణానికి నిర్ణయించిన ధరకే ఇల్లు కట్టి ఇవ్వాలని చెప్పారు. గ్రామంలో కోరుకొప్పుల వాణి విఘ్నేశ్వర ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు భూమి పూజ లో కలెక్టర్ పాల్గొని,ఇంకా నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించి,ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారందరికీ ప్రతి సోమవారం వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు.గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, అంగన్వాడి కేంద్రం చిన్నగా ఉందని, గ్రామంలో స్థలం ఉంటే అంగన్వాడీ కేంద్రాన్ని కట్టించడం జరుగుతుందని తెలిపారు.ఇటీవల తాటి చెట్టు పై నుండి జారి పడి మరణించిన గోడిసెల శ్రీ రాములు గౌడ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఎక్సైజ్ అధికారికి చెప్పడం జరిగింది. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా గౌడ కులస్తులకు కాటమయ్య కిట్లను ఇచ్చేలా చూస్తానన్నారు.ప్రైమరీ స్కూల్ ను సందర్శించి,విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు.విద్యార్థులు ప్రతిజ్ఞ సమయంలో విద్యార్థులు గుణింతాలు చదవడం,ఇంగ్లీష్ లో పొడుపుకథలు తప్పుల్లేకుండా చెప్పడం చూసి స్కూల్ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులను సన్మానించారు. ,గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేయించారు . గ్రామస్థులు ఏమైనా ఇబ్బందులు ఉంటే మెడికల్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.( గామపంచాయతీ ఆవరణలో వన మహొూత్సవంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటారు.గ్రామంలో చెరువు కట్ట వద్ద ఈత చెట్టు మొక్కలు నాటడం జరిగింది. గ్రామంలోని పీర్ల కొట్టం వెనుక రోడ్డుకు మధ్యలో ప్రమాదా కరంగా ఉన్న కరెంటు స్తంభాన్ని తొలగించి, వాటి స్థానంలో సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# దేశంలో అతిపెద్ద కుటీర పరిశ్రమ చేనేత

### చేనేతల జీవితాల్లో వెలుగులు నింపడమే..కొండా లక్ష్మణ్ బాపూజీకి నిజమైన నివాళి

### – హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి)**

దేశంలోనే వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద కుటీర పరిశ్రమ చేనేత అని అలాంటి చేనేతల జీవితాల్లో వెలుగులు నింపడమే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి నిజమైన నివాళులని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. గురువారం రోజున 11వ జాతీయ చేనేత దినోత్సవంలో భాగంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని చేనేత విగ్రహానికి, కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చేనేత కార్మికుల గృహాలను సందర్శించి చేనేత మగ్గాలపై తయారు చేసే చీరల పనితీరును పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కుటీర పరిశ్రమను జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. నులు దారం, రంగులపై తక్కువ వడ్డీతో చేనేత కార్మికులకు రుణాలు అందించాలని, ఆరోగ్య బీమా, పిల్లలకు ఉన్నత విద్య అందేలా స్కీములు ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, కర్నాటి ధనంజయ, సీత శ్రీరాములు, ఎన్నం శివకుమార్, నోముల గణేష్, భారత వాసుదేవ్, చిక్క కృష్ణ, భారత లవ కుమార్, అంకం పాండు, మెరుగు శశికళ, కర్ణాటి అంజమ్మ, దోర్నాల గణేష్, కేసారం కృష్ణారెడ్డి, గుద్దేటి పాండు, కిరణ్, బడుగు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**గుడిపల్లి ఆగస్టు 07(ప్రజా జ్యోతి):**

మూడు రోజులకు మించి జ్వరంతో బాధపడుతున్నట్లయితే తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె గుడిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ, ఇన్ పేషెంట్, మందుల స్టాక్ రిజిస్టర్, తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జ్వర సర్వేను నిర్వహించడం జరుగుతున్నదని, అయితే వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సంభవిస్తున్నాయని, ప్రజలు సీజనల్ వ్యాధుల వల్ల ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను జ్వరం వచ్చినప్పుడు తక్షణమే డాక్టర్ ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని చెప్పారు. ప్రత్యేకించి 3 రోజులకు మించి జ్వరం ఉన్నట్లయితే నిర్లక్ష్యం చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టర్ తో చూయించుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులతో పాటు, అన్ని రకాల జబ్బులకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాక అవసరమైన మందులు సైతం సిద్ధంగా ఉన్నాయని, అందువల్ల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వారి పరిధిలో ఎప్పటికప్పుడు జ్వరపీడితులను గమనిస్తూ ఉండాలని, ఆశ, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఎప్పటికప్పుడు గ్రామాల నుండి సమాచారాన్ని సేకరించి వైద్యం అందించే విధంగా సిద్ధంగా ఉండాలని, ఇందుకు గాను మందులతో పాటు, ఇతర పరీక్షలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.



# ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు అందుతున్నాయా?

### రోగులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్
### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### త్వరితగతిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి
### తుంగతుర్తి ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**తుంగతుర్తి, ఆగస్టు 7,(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మంచిగా అందుతున్నాయా..? దాక్టర్లు సమయానికి వస్తున్నారా? అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రోగులను అడిగి తెలుసుకున్నారు.గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసి ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్, ఇతర విభాగాలను తనిఖీ చేయడంతో పాటు రోగులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్క నాటి నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఆస్పత్రిలోని హాజరు పట్టికను తెప్పించుకొని ప్రతిరోజు ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు ఎంతమంది వస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...



ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వచ్చే మూడు నెలలు జాగ్రత్తగా ఉండాలని తగిన ప్రణాళికను రూపొందించుకోవాలని సంబంధిత దాక్టర్లకు సూచించారు.ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు.ఆసుపత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందుల ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం వైద్య సేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులకు తేనున్నట్లు తెలిపారు.కలెక్టర్ వెంట డి సి హెచ్ ఓ దాక్టర్,వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సూపర్ రిడెంట్ దాక్టర్ నిర్మల్ కుమార్, తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, తదితరులు ఉన్నారు.

# బాగున్నారా...?

### కలెక్టర్ రైతులతో మమేకం అయిన తీరు అద్భుతం...
### భూభారతి తో రైతాంగ సమస్యలకు సత్వర పరిష్కారం: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**తుంగతుర్తి, ఆగస్టు 7,(ప్రజా జ్యోతి):**

రైతు దేశానికి వెన్నుముక లాంటి వాడు. అలాంటి రైతును ఆప్యాయతగా బాగున్నారా? అని రైతుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రైతులు పెట్టుకున్న భూభారతి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించి అధికారులతో మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తో రైతాంగ సమస్యలు సత్వరమే పరిష్కారం అయ్యేందుకు మార్గం సుగమమైందని జిల్లా కలెక్టర్ అన్నారు. తహసిల్దార్ కార్యాల నుండి బయటకు వెళ్తున్న క్రమంలో తనకు కనిపించిన రైతులతో ఆప్యాయంగా పలకరించి, కార్యాలయానికి దేనికి వచ్చారు.?భూ సమస్యలు ఏమన్నా ఉన్నాయా? ఉంటే భూభారతిలో దరఖాస్తు చేసుకున్నారా? అని అడిగి రైతుల యోగక్షేమాల గురించి వాకాబు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు,రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ రాకతో...... ఎరువుల షాపుల పారా హుషార్

### ఉదయం తీసిన ఎరువుల షాపులు మధ్యాహ్నానికి మూసివేత

**తుంగతుర్తి, ఆగస్టు 7,(ప్రజా జ్యోతి):**

జిల్లా కలెక్టర్ మండలానికి రాకతో విషయం తెలుసుకున్న పలు ఎరువుల విత్తనాల షాపుల యజమానులు మూసివేయడం పై మండలంలో చర్చ నియాంశంగా మారింది. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం యధావిధిగా తెరిచిన ఎరువుల షాపులు కలెక్టర్ వస్తున్నారని విషయం తెలుసుకున్న మండల కేంద్రంలోని పలు ఎరువుల షాపుల యజమానులు తమ ఎరువుల విత్తనాల షాపులను మూసివేశారు. గతంలో కూడా విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీకి వచ్చినప్పుడు పలు షాపులు కూడా మూసివేశారు. దీంతో తమ దుకాణాలలో ఎలాంటి తప్పు లేకుండానే కలెక్టర్ వచ్చినప్పుడు షాపులు ఎందుకు మూసివేస్తున్నారని ఇందులో ఏదో మతలబు ఉందని వారి భయంతోనే షాపులు మూసివేస్తున్నారని ప్రజలు



చర్చించుకుంటు న్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సాయి కృష్ణ పెస్ట్ సైడ్ దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి నిలువ ఉన్న యూరియా. డి ఏ పి గురువులను పరిశీలించి ఎవరెవరికి ఎంత మేరా అమ్మారు తదితర విషయాలను తెలుసుకుని పలు రిజిస్టర్ లను పరిశీలించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు ఉన్నారు.



# ఆధ్యాత్మికతను దైవచింతన ను పెంపొందించుకోవాలి.. ఎస్సై ఐలయ్య గౌడ్

**నాగారం ఆగస్టు 07 ప్రజా జ్యోతి.**

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను దైవచింతనను పెంపొందించుకోవాలి అని నాగారం మండలం ఎస్సై అయిలయ్య అని అన్నారు. గురువారం నాగారం మండల లోని నరసింహులగూడెంలోని గ్రామస్తులంతా ఐకమత్యంగా నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాల లోమహిళలు అమ్మవారి కి సమర్పించే బోనం ఎత్తుకొని గుడి వద్దకు చేరుకొని మొక్కలను చెల్లించుకుని, సుఖసంతోషా లతో , పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో బాగా ఉండాలని, దీవించండి అని అమ్మవారిని వేడుకున్నారు. కొంతమంది దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి కోళ్లు, గొర్రెపోతుల సమర్పించడం అమ్మవారిని దర్శించుకున్నారు. కరువు కాటకాలనుండి కాపాడడానికి ఎడ్ల



బండ్లు, ట్రాక్టర్లు ను గుడి చుట్టూ తిప్పి అమ్మవారి నీ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలోఆంజనేయులు,ఎల్లయ్య, ప్రభాకర్ , నరసయ్య ,వెంకన్న, మల్లేష్, యుగేందర్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మహిళా సోదరీమణుల తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదలపై అప్రమత్త తప్పనిసరి



**కోదాడ టౌన్ ,ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి):**

అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ ఆయిల్ సూర్యాపేట, ఖమ్మం జిల్లాల సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గుడిబండ శివారులోని అంజన్ ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్ద గురువారం అగ్నిప్రమాద నియంత్రణకు డెమో ఏర్పాటు చేశారు.

# కల్లెపు కిష్టయ్య కుటుంబానికి బియ్యం అందజేత

**అలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కల్లెపు (పుట్టల) కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు 50 కిలోల బియ్యం అందజేశారు. గురువారం ఆలేరు మండలం శారాజ్ పేట గ్రామంలోని పుట్టల కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు మృతుని భార్య అండాలుకు, కుమారుడు సాయిరామ్‌కు మాజీ ఎంపీటీసీ రచ్చ రాంనర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ కంతి మహేందర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొరిగాడి అశోక్, సందేపల్లి రాంనర్సయ్య, కల్లెం తిరుమలేశు, పుట్టల యాదగిరి, జనగాం కిష్టయ్య, చిలుకు ప్రశాంత్, పుట్టల రమేష్, పి. నరేష్, కల్లెపు రవి, జే. పవన్, ఎల్లయ్య, ఐలయ్య, కిష్టయ్య, పెంటయ్య, చంద్రయ్య, శ్రీరామ్, శ్రీకాంత్, సాయి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

## చేనేతకు చేయూతనిచ్చి ప్రభుత్వాలు ఆదుకోవాలి





**కోదాడ టౌన్ ,ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):**

జాతీయ చేనేత దినోత్సవన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో ప్రధాన రహదారిపై ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి సేవా సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వ్యాపార పరంగా చేనేత కార్మికులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీ పడలేకపోతున్నారని ప్రభుత్వాలు చేనేత కార్మికుల సమస్యలను అర్థం చేసుకొని ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోలి నాగరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి గొర్రె రాజేష్, నియోజకవర్గ అధ్యక్షులు కొంగర నరసింహారావు పట్టణ సెక్రటరీ పిండిప్రోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆనందం వెంకటరావు, చెరుపల్లి మట్టయ్య, బుద్ధారపు శేషగిరి, కల్వకుంట్ల రత్నాకర్ పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలోవంద గొర్రెలు మృతి: బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శ



**ఆలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):**

వీధి కుక్కలు దాడి చేయడంతో ఆలేరు పట్టణానికి చెందిన ఎగ్గిడి సంపత్ కు చెందిన వంద గొర్ల మృతి చెందగా, విషయం తెలుసుకున్న ఢిల్లీలో ఉన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంపత్ కు ఫోన్ లో పరామర్శించారు. గురువారం ఉదయం గొర్ల చా గుడిలో ఉన్న వీధి కుక్కలు దాడి చేయడంతో మరణించాయని సంపత్ వాపోయాడు. సుమారు ఆస్తి నష్టం ఆరు లక్షల రూపాయలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో తీవ్ర నష్టం వాటిల్లిన బాధిత కుటుంబానికి మద్దతుగా ఆలేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు స్పందించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీ వెళ్ళిన ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలన్న విషయాన్ని తెలుసుకున్న వెంటనే అయిలన్న ఫోన్లో మాట్లాడుతూ ప్రభుత్వ తరపున తమ పూర్తి సహాయాన్ని అందిస్తామని, వ్యక్తిగతంగా కూడా మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో బాధిత కుటుంబానికి స్థైర్యాన్ని కలిగిందని, తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గౌడన్న లకు కాటమయ్య సేఫ్టీకిట్లే రక్ష : మార్కెట్ చైర్మన్ వెంకటయ్య



**చౌటుప్పల్, ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి )**

గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కుతూ దిగుతున్న సమయాలలో ప్రమాదాల బారిన పడకుండా కాపాడేందుకు కాటమయ్య రక్ష సెఫ్టీ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో గురువారం గీత కార్మికులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సేఫ్టీ కిట్లను రామన్నపేట ఆప్కారి శాఖ సీఐ బాలునాయక్ తో కలిసి చైర్మన్ వెంకటయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యతను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సర్పంచ్ లు పబ్బు రాజు గౌడ్, గుండు మల్లయ్య గౌడ్, చెన్న గోని అంజయ్య, నర్సింహా గౌడ్, నాయకులు బోయ దేవేందర్, మొగుదాల రమేష్ గౌడ్, ఎర్ర జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**యాదాద్రి(ఆగస్టు07)వలిగొండ(ప్రజాజ్యోతి న్యూస్):**

మండల పరిధిలోని టేకులసోమరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం తల్లిపాల వారోత్సవాలను వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సూపర్వైజర్ పారిజాత , ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిపిల్లలకు తల్లి ముర్రుపాలు పట్టించాలని, తల్లిపాలు బిడ్డకి ఎంతో మేలుచేస్తుందని , బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని సూచించారు. అమృతం విటమిన్లుకలి ఉంటాయని, తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా వంటి వ్యాధినిర్వక శక్తిని ఇస్తాయని తల్లిపాలలో అనేక రకాల పోషకాలు ఉంటాయని తెలియజేశారు. ఆరు నెలల నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం అందించాలని, పోషకాహారంతో పాటు బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలియజేశారు



ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కనకదుర్గ,రామలింగం, అంగన్వాడి టీచర్ కే దుర్గా,ఏఎన్ఎం షాలిని,ఆశ వర్కర్ వసంత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరు పాల్గొన్నారు.

# కవి పారుపల్లి నరసింహ ను సన్మానించిన జిల్లా కలెక్టర్

**వలిగొండ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)**

జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని గురువారం జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని చేనేత రంగంలో విశేష కృషి చేసిన నేతన్నలకు సన్మానం చేసి మెమొంటో అందజేశారు. వలిగొండ మండల కేంద్రానికి చెందిన నేషనల్ పద్మ అవార్డు, మహాకవి నన్నయ్య నేషనల్ అవార్డు గ్రహీత కవి పారుపల్లి నరసింహ ను జిల్లా కలెక్టర్ మెమొంటో శాలువాతో సత్కరించారు.



# ఆలేరు పట్టణంలో మాస్ ప్లాంటేషన్

**మొక్కలు నాటే కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది**

**మొక్కలు నాటుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**

**ఆలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):**

కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళికలో ఒక మార్పు, అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా, గురువారం ఆలేరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. ఇందులో బాగంగా మాస్ ప్లాంటేషన్ (బహుళ మొక్కల నాటుడు) పెద్ద మొత్తంలో పట్టణంలోని పలు వార్డులలో మొక్కలుపాత మునిసిపల్ ఆఫీస్ నుండి దొంతిరి సోమిరెడ్డి గార్డెన్, 11వ వార్డులోని మున్సిపల్ వార్డు ఆఫీస్ నుండి కొలనుపక్ రోడ్డుపై, ప్రగతి పాఠశాల, ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్, రఘునాథపురం రోడ్, దినేష్ గార్డెన్, పద్మశాలీ సంఘం, జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, బహదూర్‌పేట్, బృందావన్ కాలనీ, సోమరాజుగూడెం వద్ద పద్మావతి ఫంక్షన్ హాల్ సమీపంలో, మెయిన్ రోడ్ కు ఇరువైపులా మొక్కలు నాటారు. పారిశుధ్య విషయంలో పదో వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికారక చెత్త పై పౌరులు, కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పురపాలక సంఘ కమిషనర్ శ్రీ బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేనేజర్ బి. జగన్ మోహన్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆర్ పి లు, శానిటరీ జవాన్లు, పారిశుధ్య సిబ్బంది, వనమహోత్సవ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన ఏపీఎంగా శ్రీదేవి

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్ట్ 07, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల మహిళా సమాఖ్య నూతన ఏపీఎంగా గురువారం శ్రీదేవి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన యాదయ్య చండూరు మండలానికి వెళ్లారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయనను పలువురు సన్మానించారు.



# ఆలేరు పట్టణంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**ఆలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):**

ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం, చేనేత కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ లు మాట్లాడుతూ చేనేత రంగం దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, 1905లో కలకత్తాలో జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాల బహిష్కరణకు నాంది పలికిన రోజును గుర్తుగా కేంద్ర ప్రభుత్వం 2015లో ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగ అభివృద్ధికి చేపడుతున్న పథకాలపై కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వృత్తి నైపుణ్యం లో పేరుగాంచిన ప్రముఖ చేనేత కళాకారులు నారాయణ లక్ష్మీనర్సు, బూరెల ఆంజనేయులు, గాడిపెల్లి యాదగిరి, బండ లక్ష్మీనర్సు,



వెంగల్ దాసు ఆంజనేయులు, బోడ శ్రీశైలం లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చింతకింది ప్రకాష్, బేతి రాములు, బింగి నరసింహులు, గట్టు రాజు, మెరుగు శ్రీధర్, అమృతం నరసింహులు, చిట్టిమిళ్ల సిద్ధి రాములు, మంగళపల్లి నాగరాజు, దూడం లక్ష్మీనారాయణ, యెలగందుల యాకూబ్ స్వామి, బిర్రు రవి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు




**వలిగొండ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)**

స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ దావఖానా లో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పూసుకూరి లింగస్వామి, కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ బాబా, మండల ఉపాధ్యక్షులు మనోజ్, %చీూఖ×% మండల్ అధ్యక్షులు సాయి, చిన్నపాక నరేందర్, మైసోళ్ళ వినోద్,నవీన్, రేగు మల్లికార్జున్,ఎక్కల దేవి శ్రీను, వినేష్, వెంకటేష్, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమైనవి



**వలిగొండ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)**

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమైన డాక్టర్ తేజస్విని అన్నారు.గురువారం వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ ప్రసవించిన తర్వాత గంటలోపు తల్లి పాలను మురుపాలు అంటారనీ మురుపాలలో కొలెస్ట్రాల్ ఉంటుందన ఆ పాలను త్రాగించడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆ పాలు బిడ్డకు మొదటి టీకా తో సమానం అని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్స్, తల్లులు గర్భవతులు పాల్గొన్నారు.

# పాము మార్కండేయకు సన్మానం

అలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి): 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు యాదాద్రి జిల్లా జౌళి శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు పాము మార్కండేయను శాలువాతో సత్కరించి, జాతీయ చేనేత దినోత్సవ మెమెంటోను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చేనేత కళాకారుల కృషి దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేనేత వృత్తిని మరింత బలోపేతం చేస్తున్నాయని చెప్పారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి టీఎస్ యుటిఎఫ్ కృషి చేస్తుంది

**-జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్**

**హుజూర్ నగర్ ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని యుటిఎఫ్జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ అన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హుజూర్ నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆర్.దామోదర్ పాల్గొని ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సంవత్సరాలు పాటుగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల



చేయాలని డిమాండ్ చేశారు .పోరాట మార్గమే ఎజెండాగా పనిచేసే టీఎస్ యుటిఎఫ్ సంఘానికి సభ్యత్వాన్ని ఇచ్చి సంఘ బలోపేతానికి తోడ్పాటు ఇవ్వడం ఉపాధ్యాయ ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం అన్నారు.ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల నుండి అనూహ్య స్పందన లభించిందని,మొదటి రోజునే అన్ని పాఠశాలలు సందర్శించి అత్యధిక సభ్యత్వాలు రాయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జెట్టి కమల మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి, వడ్లానపు రామకృష్ణ,సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్,చిక్కుళ్ళ గోవింద్,శ్రీనివాస్ రెడ్డి,ఇందిరాల జ్యోతి,బానోతు శ్రీను,సైదులు, ప్రభాకర్ రెడ్డి,అజయ్, పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఉద్యమకారుల బైఠాయింపు

**ఆలేరు, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల పోరాటాల ఫలితంగానే రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, రాష్ట్ర ఏర్పాటు లో కృషి చేసిన ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ గురువారం ఆలేరు పట్టణంలోని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయింపు చేపట్టారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, 250 గజాల ఇంటి స్థలం,ఆరోగ్య భీమా (హెల్త్ ఇన్సూరెన్స్) కార్డులుఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలనివిజ్ఞప్తి చేస్తూ తహసిల్దారు కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదిక కన్వీనర్ మొరిగాడి వెంకటేష్, కో-కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, రాచకొండ జనార్ధన్, బడుగు జహంగీర్, పద్మ సుదర్శన్, మహేందర్ రెడ్డి, గుజ్జ అశోక్, ఎలగందుల సురేష్, పూల నాగయ్య, పిక్క శ్రీనివాస్, కర్రె అశోక్, కోటగిరి ఆంజనేయులు, ఎండీ మదర్, చిమ్మి అబ్బసాయిలు, ఆలేటి భాస్కర్, మొరిగాడి ఇందిరా, నీలంపల్లి కవిత, చింతకింది సత్యనారాయణ, ఎస్ నిలయ్యా, సర్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# ఏవన్ బ్లడ్ డొనేషన్ ఆధ్వర్యంలో మరోసారి రక్తదానం

**కోదాడ టౌన్,ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):**

రక్తదానం ప్రాణదానం తో సమానం అని ఏ వన్ బ్లడ్ డొనేషన్ అధ్యక్షుడు నజీర్ అన్నారు ఈరోజు జగయ్య పేట కొడాలి సుబ్బారావు సూపర్ స్పెషలిటీ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న జగ్గయ్యపేట మండలం అగురారం గ్రామనికి చెందిన జీ సీతమ్మ గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం ఒక ప్యాకెట్ ఓ పాజిటివ్ అవసరం పడగా వారు ఏ వన్ బ్లడ్ డొనేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నజీర్ ను సంప్రదించగా వారు స్పందించి వారి గ్రూపులో సభ్యులైనటువంటి బొలిశెట్టి సుధీర్ కుమార్ కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా సుధీర్ కుమార్ లకు ఫోన్ చేయగా



మేమిస్తామని ముందుకు రావడం తో రక్తదానం చేయించినట్లు తెలిపారు నజీర్ మాట్లాడుతూ ప్రమాదం లో గాయపడిన వారికీ ఆపదలో ఉన్న వారికీ చాలా మందితో రక్తదానం చేఇంచి ప్రాణదాతగా నిలిచామన్నారు బ్లెడ్ అవసరం ఉన్న వాళ్ళు ఎవరైనా సరే తనకు కు 9989197468 ఫోన్ చేసిన సంప్రదించిన తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏ వన్ బ్లెడ్ డొనేషన్ అధ్యక్షులు నజీర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల పరిధి ప్రథమ చికిత్స మాత్రమే

## -డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి



**మునగల ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం గ్రామీణ వైద్యుడు (ఆర్.ఎం.పి)చంద్రమౌళి వైద్యశాలలో(ఫస్ట్ ఎయిడ్ సెంటర్) చికిత్స పొందుతూ బరాకతి గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో ఆ ఘటనపై నివేదిక ఇవ్వాలి అనీ డీఎంహెచ్వో ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి వైద్యశాలను పరిశీలించారు. వైద్యశాలను ఎన్ని రోజుల నుండి మునగాలలో నిర్వహిస్తున్నారు అని, కనీసం వైద్యశాలకు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అని బోర్డు కూడా లేదని హెచ్చరిస్తూ నిర్వాహకుల నుండి సమాచారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని పరిధిని మించి వైద్యం చేసి ఇబ్బందులకు గురి కావద్దని ఏదైనా ఇబ్బందికరమైన పరిస్థితిలో రోగులు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని చెప్పాలని ఆమె అన్నారు. పత్రాల పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మునగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవీందర్, వైద్య సిబ్బంది సురేష్, పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



**హత్య ఆత్మహత్య కోణంలో దర్యాప్తు చేసిన పోలీసులు**

**కోదాడ టౌన్,ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):**

ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కోదాడ పట్టణంలోన చెరువు బజార్ లోగురువారం చోటుచేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ... ఉప్పుతల లక్ష్మి (40) ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని భర్త శ్రీను భార్యను కొట్టి చంపాడని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.సీఐ శివశంకర్ నేతృత్వంలో దర్యాప్తు జరుపుతున్నారు.


**నా బిడ్డ చంపారంటూ తల్లిదండ్రులు ఆరోపణ**

నా బిడ్డ ఆత్మహత్య చేసుకునేత పిరికిది కాదు ఇది ముమ్మాటికీ హత్యనని మృతురాలు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతురాలు భర్త కుటుంబ సభ్యులపై గొడవకు దిగారు. తన బిడ్డను భర్త శ్రీను గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. శ్రీను ఇంకో మహిళతో ఉంటూనే ఆమెను పెళ్లి చేసుకుంటా అంటూ ప్రతిరోజు నా బిడ్డ బిడ్డతో గొడవ పడే వారిని, నెల రోజుల క్రితం కూడా నా బిడ్డను కొట్టి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పెరికా సింగారం పంపించాడని గుర్తు చేశారు. అల్లుడిని మందలించిన అనంతరం తిరిగి మళ్లీ నా బిడ్డను అత్త వాళ్ళ ఇంటికి పంపించామని తెలిపారు. ఇక ప్రశాంతంగా ఉంటున్నారులే అనుకుంటే ఇప్పుడు నా బిడ్డను చంపి శవం ముందర ఉంచారని వారు కన్నీరుగా విలిపిస్తున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## పద్మశాలిల సమస్యలను బిజెపి రాష్ట్ర అధ్యక్షులుకు తెలిపిన రఘునాథపురం వాసులు

**రాజాపేట, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావుకు రఘునాథపురం పద్మశాలి సంఘం తరపున గురువారం నేతన్నాల సమస్యలను వినతి పత్రం ద్వారా తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ చేనేత శాలువతో సత్కరించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంగా రామచంద్రరావుకు స్వాగతం పలికారు.




# వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కిక్కిరిసిన పూల మార్కెట్

**కోదాడ టౌన్,ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి):**

శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నేపథ్యంలో గురువారం కోదాడ పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద ఉన్న పూల మార్కెట్,పూజా సామాగ్రి, గాజులు, పండ్లు ఇతర వస్తువుల కొనుగోలు చేసేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొన్నది.ద్విచక్ర వాహనాలు రోడ్డుపై నిలవడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.





# కృష్ణవేణి పాఠశాలలో వనమహోత్సవం



**చౌటుప్పల్, ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి )**

వనమహోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల ప్రాంగణంలో ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి లతో కలిసి మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి మొక్కలు నాటారు.ఈ సందర్బంగా ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారమనీ, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పచ్చదనం అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమం లో 9 వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్, కృష్ణవేణి పాఠశాల చైర్మన్ గుత్తా గోపాల్ రెడ్డి, కరస్పండెంట్ గుత్తా కవిత, ప్రిన్సిపల్ ఉయ్యాలా రమేష్ ,నాయకులు మొగుదాల రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీతో వ్యవసాయ పనిముట్ల పంపిణీకి సిద్ధం



**నాంపల్లి,ఆగస్టు,07(ప్రజాజ్యోతి):**

మండలంలోని రైతులు స్మామ్ పథకం కింద వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 50 శాతం, ఇతరులకు 40% సబ్సిడీతోను పనిముట్లు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి బండారు శివ గురువారం పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు ఆగస్టు 14 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి దరఖాస్తుకు ధరఖాస్తు ఫారం, భూమి పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు ,బ్యాంక్ అకౌంట్ ఆర్ సిజిరాక్స్ పత్రాలు కార్యాలయంలో సమర్పించాలి. ట్రాక్టర్ సంబంధిత పరికరాలకు మాత్రమే అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. పూర్తి వివరాలకు వ్యవసాయ విస్తరణాధికారి లేదా మండల వ్యవసాధికారి ని సంప్రదించాలని కోరారు.

# వివిధ పంటలపై రైతులకు అవగాహన సదస్సు

నాంపల్లి, ఆగస్టు,07(ప్రజా జ్యోతి):స్వచ్ఛంద కార్యకర్తలకు, రైతులకు వివిధ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఫార్మర్స్ అగ్రికల్చర్ సొసైటీ చైర్మన్ ఇందిర అన్నారు. గురువారం నాంపల్లిలో ఆమె మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల్లో స్వచ్ఛంద కార్యకర్తలు వాలంటీర్ గా పని చేసేందుకు రైతులు, మహిళలు, యువకులు ముందుకు రావాలన్నారు. రైతులు పండించిన ప్రతి పంట వారికి గిట్టుబాటు ధర కల్పించడం కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు. వివిధ గ్రామాల్లోని మహిళా సంఘ సభ్యులు, రైతులు, యువకులు స్వచ్ఛందంగా పనిచేయాలని తెలిపారు. ఆసక్తి గలవారు ఫోన్ నంబర్ 9989854971 సంప్రదించాలని కోరారు.

# పల్లెనిద్ర అనంతరం దూది వెంకటాపురం గ్రామంలో గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్.

### మార్నింగ్ వాక్ చేసి గ్రామంలో పర్యటించిన కలెక్టర్.....

### ప్రజల సమస్యలు ఆలకించి తక్షణమే పరిష్కరించిన హనుమంతరావు.....

### పల్లెనిద్ర సందర్భంగా దూది వెంకటపురం గ్రామస్తులతో మమేకమైన జిల్లా కలెక్టర్....

**రాజపేట ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రజల, గ్రామ సమస్యల పరిష్కారానికి రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో పల్లెనిద్ర యూత్ నా కార్యక్రమం సందర్భంగా ప్రజలతో మమేకమై వారితోటే కలిసి ఉండి నిద్రించి అన్ని వాడల్లో తిరిగి సమస్యలు అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చేశారు. దీంతో దూది వెంకటాపురం లోని పేరుకుపోయిన సమస్యలు ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా అవసరమైన సలహాలు సూచనలతో పాటు పరిష్కారం అయ్యాయి. రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే మార్నింగ్ వాక్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. గురువారం రోజు ఉదయం 6 గంటల నుండి కలెక్టర్ గ్రామంలోని కాలనీలోని ఇంటి ఇంటికి వెళ్లి గ్రామస్థులతో మాట్లాడుతూ, వారి సమస్యలను తెలుసుకుంటూ తిరిగారు. గ్రామంలో క్షేత్రస్థాయిలో తిరిగితేనే వారి యొక్క సమస్యలు తెలుస్తాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడం జరుగుతుందని, జిల్లా అధికారులందరూ రావడం జరిగిందన్నారు. గ్రామంలో గ్రామపంచాయతీ భవనం బాగుందన్నారు .

గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడం లేదని గ్రామస్తులు తెలుపగా, యాదగిరిగుట్ట ఆర్టీసీ డిఎం కి ఫోన్ చేసి మాట్లాడటంతో గ్రామానికి బస్సు పంపించారు. గ్రామానికి బస్సు రావడంతో కలెక్టర్ తో పాటు గ్రామస్థులు ప్రయాణించారు. నిత్యం గ్రామానికి రెండు సార్లు బస్సు సర్వీసు వస్తుంది అని చెప్పారు. గ్రామంలో ప్రధాన దారి పై డ్రైనేజీ సౌకర్యం సరిగా లేకపోవడంతో వర్షం



కురిసినప్పుడు వరద ఇంట్లోకి వస్తుంది అని గ్రామస్తులు తెలుపడంతో వెంటనే డ్రైనేజీ పనులు చేపట్టాలని ,సిసి రోడ్లు లేని కాలనీలో సిసి రోడ్డు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వైకుంతధామ0కు బాట లేదని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి రాగా పరిష్కరించడం జరుగుతుందని ఉన్నారు. అర్హులైన



వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.

ఇంకా రాని వారు ఎవరైనా ఉంటే మీ సేవ సెంటర్ లో అప్లై చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జరుగుతున్న ఇండ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం తరుపున ఇంటి నిర్మాణానికి ఇసుక ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. మేస్త్రీ లకు కూడా ఇంటి



నిర్మాణానికి నిర్ణయించిన ధరకే ఇల్లు కట్టి ఇవ్వాలని చెప్పారు. గ్రామంలో కోరుకొప్పుల వాణి విఘ్నేశ్వర ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు భూమి పూజ లో కలెక్టర్ పాల్గొన్నారు. ఇంకా నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించి,ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకు న్నారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారందరికీ ప్రతి సోమవారం వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, అంగన్వాడి కేంద్రం చిన్నగా ఉందని, గ్రామంలో స్థలం ఉంటే అంగన్వాడీ కేంద్రాన్ని కట్టించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల తాటి చెట్టు పై నుండి జారి పడి మరణించిన గోడిసెల శ్రీ రాములు గౌడ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఎక్సైజ్ అధికారికి ఆదేశించారు. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా గౌడ కులస్తులకు కాటమయ్య కిట్లను ఇచ్చేలా చూస్తానన్నారు.

### ప్రైమరీ స్కూల్ ను సందర్శించి, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిజ్ఞ సమయంలో విద్యార్థులు గుణింతాలు చదవడం,ఇంగ్లీష్ లో పొడుపుకథలు తప్పుల్లేకుండా చెప్పడం చూసి, విన్న కలెక్టర్ హనుమంతరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సన్మానించారు. మండలంలోని అన్ని పాఠశాలల పర్యవేక్షణ చేస్తున్న ఎంఈఓ చందా రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. వర్షం పడిన సమయంలో స్కూలులో స్లాబ్ కురుస్తుందని చెప్పడంతో వెంటనే మరమ్మతులు చేయించాలని పంచాయతీ రాజ్ ఏఈ కి



సూచించారు. ప్రైమరీ స్కూల్ లోని అంగన్వాడీ స్కూల్ లో విద్యార్థులు తో కాసేపు మాట్లాడి, వారికి బిస్కట్స్ పంపిణీ చేశారు. గ్రామంలో పశు వైద్య మెడికల్ క్యాంపు ప్రారంభించిన అనంతరం గ్రామంలో ఉన్న పశువుల కి టీకాలు ,వేయాలని వెటర్నరీ డాక్టర్లు సూచించారు నిర్వహించిగ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేయించారు . గ్రామస్థులు ఏమైనా ఇబ్బందులు ఉంటే మెడికల్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటారు. గ్రామంలో చెరువు కట్ట వద్ద ఈత చెట్టు మొక్కలు నాటారు.గ్రామంలోని పీర్ల కొట్టం వెనుక రోడ్డుకు మధ్యలో ప్రమాదా కరంగా ఉన్న కరెంటు స్తంభాన్ని తొలగించి, వాటి స్థానంలో సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా అధికారులు, ఎంఈఓ చందా రమేష్ ఎంపీడీవో నాగవేణి ఎం పి ఓ ఆవుల కిషన్, విద్యుత్తు ఏఈ చంద్రశేఖర్, వ్యవసాయ అధికారిని పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు పంచాయతీ కార్యదర్శి మరియు గిర్దావరిని సస్పెండ్ చేసిన కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ఆగస్టు 07(ప్రజాజ్యోతి న్యూస్)**

మోత్కూర్ మండలం పాలడుగు పంచాయతీ కార్యదర్శి ని మరియు గిర్దావర్ ని సస్పెండ్ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు గురువారం మోత్కూరు మండలం పాలడుగు పంచాయతీ కార్యదర్శి ని మరియు మోత్కూరు గిర్దావర్ ని సస్పెండ్ చేయడం చేశారు.కల్యాణలక్ష్మి చెక్కులు అనర్హులకు ఇవ్వటం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కలెక్టర్ దృష్టికి రాగానే వెంటనే విచారణ జరిపించాలని భువనగిరి ఆర్డీఓకి ఆదేశాలు జారీచేశారు. తహసీల్దార్ మరియు ఆర్డీఓ నివేదికల ప్రకారం కనీసం సమగ్ర విచారణ జరపకుండా కల్యాణలక్ష్మి మంజూరికి కారణం అయ్యారని,వారి నివేదిక ఆధారంగా పంచాయతీ కార్యదర్శి ని మరియు గిర్దావర్ ని సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి తప్పులు ఎవరు చేసినా వారిని సహించేది లేదని హెచ్చరించారు.

# రోడ్డు మరమత్తులను వెంటనే చేపట్టాలి

**వలిగొండ ఆగస్టు 7( ప్రజా జ్యోతి)**

వలిగొండ పట్టణంలో పాత పోస్ట్ ఆఫీస్ వద్ద నిలిచిపోయిన ఆర్ అండ్ బి రోడ్డుపై గల మోరీ మరమ్మతులను వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహలు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం వలిగొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మెయిన్ రోడ్డు పై పాత పోస్ట్ ఆఫీస్ వద్ద సగం తొవ్వి నిలిపివేసిన మోరి మరమత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూర శ్రీనివాస్ గర్దాసు నరసింహలు మాట్లాడుతూ ఆర్ఎంబి అధికారుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన మోరీ పనులనువెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వలిగొండ పట్టణంలో శివ సాయి ఫంక్షన్ హాల్ కి వెళ్లే మార్గంలో ఒకటి, పాత పోస్ట్ ఆఫీస్ వద్ద మరో మోరీలను తవ్వినెలలు గడుస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కావడంలేదని దీంతో అనేకమంది ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారుల నిర్లక్ష్యం వీడి మోరీ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారంలో మండల స్థాయిలో ఉన్న అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే పట్టణంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, ఆలకుంట్ల నరసింహ,ధ్యాన బోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య వేడుకలపై కలెక్టర్ సమీక్ష

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ ఆగస్టు 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథి సందేశానికి ఆయా శాఖలు వారి ప్రగతికి సంబంధించిన నివేదికలను తక్షణమే ముఖ్య ప్రణాళిక అధికారికి అందజేయాలన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్షించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం వేడుకలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని చెప్పారు. ఆగస్టు 15న ఉదయం 9 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు మొదలవుతాయని, ఎప్పటిలాగే ముఖ్య అతిథి జాతీయ పతాకావిష్కరణ, వందన స్వీకరణ, సందేశం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, స్టాల్స్ తదితరాలు ఉంటాయని తెలిపారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయా శాఖలు వారి అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలు,స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా జాతీయ సమైక్యత, దేశభక్తిని పెంపొందించే విధంగా పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీకై ఏర్పాటు చేయాలని చెప్పారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే అతిథులు, ప్రజలకు, విద్యార్థులకు అవసరమైన తాగునీరు ,టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్






నల్గొండ ఆగస్టు 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):

భూభారతి అమలులో భాగంగా రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం అయన నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో నల్గొండ డివిజన్లోని తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు, డీటీలు, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నాలుగు రోజులైనా లభ్యం కానీ మృతదేహం

### గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్న విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య

నాగార్జునసాగర్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ విహారయాత్రకు వెళ్లిన శివ, అనే యువకుడు సోమవారం సాయంత్రము వంతెన పైనుంచి కృష్ణా నదిలో పడి గల్లంతయ్యారు.నాలుగు రోజులుగా మృతదేహం కొరకు స్థానిక



సీఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి,గురువారము ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య,గాలిపు చర్యల్లో పాల్గొన్నారు, సాగర్ పోలీసులు మంగళవారం ఉదయం నుంచి,గురువారం సాయంత్రం వరకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది,గజ ఈతగాళ్లు,స్థానిక మత్స్యకారులు,కృష్ణా నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన కానీ మృతదేహం లభ్యం కాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు,అంతులేని సోకంలో ఉన్నారు,

# కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజగోపాల్ రెడ్డి తిరుగుబాటు..!?

### రాజగోపాల్ రెడ్డి పై చర్యలు తీసుకుంటారా.. మంత్రి పదవి ఇస్తారా..?

### మంత్రి పదవి కోసం వెంపర్లాడను అంటూనే...

### తనకంటే జూనియర్లకు మంత్రి పదవులు ఇచ్చారని ఆరోపణ

### మునుగోడు కాంగ్రెస్ లో అయోమయం... అనుచరుల్లో ఆందోళన

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 07, (ప్రజాజ్యోతి) :

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై మునుగోడు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోమటిరెడ్డి తిరుగుబాటు చేస్తుండడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలో పడనున్నదా అనే అనుమానాలు ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి. ఏకంగా ముఖ్యమంత్రి పైనే అవినీతి ఆరోపణలు గుప్పిస్తుండడంతో ప్రతిపక్ష పార్టీలలో సంతోషాలు వ్యక్తం అవుతుండగా కాంగ్రెస్ కార్యకర్తలు లలో అయోమయం ఆందోలనలు నెలకొంటున్నాయి. రాజగోపాల్ రెడ్డి తిరుగుబాటు దేనికి సంకేతం అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవినీతి ఆరోపణలు చేస్తుండడంతో అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందా లేక మంత్రి పదవి ఇచ్చి సముదాయిస్తుందని కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అనుచరులు చర్చించడం విశేషంగా మారింది. ఒక ప్రక్క మంత్రి పదవి కోసం ఎవరిని కాళ్లు పట్టుకోనని అంటూనే తనకంటే జూనియర్లకు మంత్రి పదవులు ఎలా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై మునుగోడు ప్రజలలోనూ చర్చోప చర్చలు జరుగుతున్నాయి. మంత్రి పదవి హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం మాట నిలుపుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మంత్రి పదవి ఇవ్వడం లేదనే ఆరోపణ లు చేస్తూనే అవసరమైతే రాజీనామాకు సైతం వెనకాడబోనని రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా ప్రకటిస్తున్నారు. గత రెండు రోజులుగా ముఖ్యమంత్రి పదవితో పాటు నిధులన్నీ కొడంగల్ నియోజకవర్గం కే తీసుకపోతున్నాడని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం రోజు ఏకంగా ముఖ్యమంత్రి 20 మంది ఆంధ్ర పెట్టుబడిదారులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని వారి బండారం సమయం వచ్చినప్పుడు బయటపెడతానని తీవ్రమైన ఆరోపణలు చేశాడు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నిత్యం చేస్తున్న విమర్శలకు ,ఆరోపణలకు భయపడి కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు దిగివచ్చి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిని ఇచ్చే అవకాశం ఉందా .. అని ప్రజలు రాజకీయ నాయకులు చర్చించుకోవడం విశేషం. మునుగోడు నియోజకవర్గం లో రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ కార్యకర్తలలో తీవ్రమైన అయోమయం నెలకొన్నది. రాజగోపాల్ రెడ్డి అనుచరులలో ఒకింత ఆందోళనలు సైతం వ్యక్తమవుతున్నాయి. గత పది ఏళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం తనలో చేసి కాంగ్రెస్ పార్టీని ముందుగా అణిచివే సిందని కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి పనిచేసినందుకే నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ఈ సమయంలో స్వంత పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేయడం ఏ మలుపులకు దారితీస్తుందోరని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.



# మేజర్ కాలువలో పడి వ్యక్తి మృతి



మిర్యాలగూడ,ఆగస్టు 07,(ప్రజాజ్యోతి):

ప్రమాదవశాత్తు మేజర్ కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని యాద్గార్ పల్లి శివారులో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన షేక్ అమీర్ అలీ (44) దేవరకొండ ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుండగా, గురువారం స్నేహితుడు నాగుల్ మీరాతో కలిసి యాద్గారి పల్లి శివారులోని కాల్వపల్లి మేజర్ కాల్వ వద్దకు సరదాగా వెళ్లారని, ప్రమాదవశాత్తు అమీర్ అలీ కాలుజారి కాలువలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి చనిపోయినట్లు తెలిపారు. మృతిని భార్య ఆసియా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రూరల్ పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఇంటర్ చదువుతున్న కుమారుడు, బీటెక్ చదువుతున్న కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

వలిగొండ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)



స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ దావఖానా లో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పూసుకూరి లింగస్వామి, కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ బాబా, మండల ఉపాధ్యక్షులు మనోజ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సాయి, చిన్నపాక నరేందర్, మైసోళ్ళ వినోద్,నవీన్, రేగు మల్లికార్జున్,ఎక్కల దేవి శ్రీను, వినేష్, వెంకటేష్, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది : బూడిద దేవేందర్ రెడ్డి

చౌటుప్పల్ ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి )



కార్యకర్తల కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ సీనియర్ బూడిద దేవేందర్ రెడ్డి అన్నారు.గురువారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దేశట్ల జంగయ్య మృతదేహానికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బూడిద దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జంగయ్య మరణం పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని దేవేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూడిద యుగేందర్ రెడ్డి, బూడిద సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సురకంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, తొర్పునూరి బాలరాజు గౌడ్, దోనూరి జంగారెడ్డి, కొండ విజయ్, ఏచూరి నరసింహ,బొమ్మ రాములు, గుడ్డేటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ఆగస్టు 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):





విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. గురువారం ఆమె పీఏ పల్లి మండలం దుగ్యాల లోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, డైనింగ్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. వంట గదిలో వంట వండేందుకు ఇంకా కట్టెల పొయ్యిని ఉపయోగిస్తుండడాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎల్పీజీ కనెక్షన్ కు దరఖాస్తు చేయాలని సూచించారు. వంట పదార్థాలపై ఎలాంటి పురుగులు, దోమలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మూతలు ఉంచాలని, భోజనం పూర్తి నాణ్యతగా వండి వడ్డించాలని, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య లోపం, ఆహారం కలుషితం వంటి కారణాలవల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకూడదని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అంతేకాక పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు వివిధ అంశాలపై పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.

# రైతులు నానో యూరియా వాడకాన్ని అలవాటు చేసుకోవాలి

## ఎరువుల దుకాణాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

చింతలపాలెం, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):

రైతులు నానో యూరియా వాడకాన్ని అలవాటు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి గోగుల శ్రీధర్ రెడ్డి సూచించారు. చింతలపాలెం మండలంలోని చింతలపాలెం, దొండపాడు గ్రామాలలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శశాంక్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 8,000 మెట్రిక్ టన్నుల యూరియా, 20,000 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు సరిపడా నిల్వలో ఉన్నాయని తెలిపారు. రైతులు సమగ్ర ఎరువుల యాజమాన్యాన్ని పాటిస్తూ పంటలు సాగు చేయాలని ఆయన సూచించారు. డీలర్లను ఉద్దేశించి, అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలని, మార్కెట్ రేటుకు అమ్మకాలు జరపాలని, కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.



# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

మర్రిగూడ ఆగస్టు 07 (ప్రజాజ్యోతి)

చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలోని వట్టిపల్లి ఎక్స్ రోడ్ నుండి మర్రిగూడ బస్టాండ్ వరకు పద్మశాలి చేనేత సహకార సంఘం అధ్యక్షుల సంగపు వేణుగోపాల్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ చేసి చేనేత జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు చేనేత కార్మికులు ఐక్యతగా ఉండి కొండ లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమనికి తగిన ప్రాధాన్యతం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు సంగపు వేణుగోపాల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ బోనాల సంబరాలు.



నాగారం ఆగస్టు 07 ప్రజా జ్యోతి.

నాగారం మండలంలో ని అన్ని గ్రామాలలో గురువారం ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద మహిళలు అమ్మవారి కి సమర్పించే బోనం ఎత్తుకొని గుడి వద్దకు చేరుకొని మొక్కలను చెల్లించుకుని, సుఖసంతోషా లతో , పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో బాగా ఉండాలని, దీవించండి అమ్మవారిని వేడుకున్నారు. మహిళలు కోణంతో అదే విధంగా పురుషులు కొంతమంది దంపతులు చేరుకున్న కుటుంబ సమేతంగా విచ్చేసి కోళ్లు, గొర్రెపోతుల సమర్పించడం అమ్మవారిని దర్శించు కున్నారు. కరువు కరగని కాపాడడానికి ఎడ్ల బంధం గుడి చుట్టూ తిప్పి అమ్మవారి నీ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మహిళా సోదరీమణుల తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు... ఎంపీడీవో జలంధర్ రెడ్డి

వలిగొండ ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి )



పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని వాతావరణ సమతుల్యతకు చెట్లు ఎంతో దోహదం చేస్తాయని మండల అభివృద్ధి పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో, వలిగొండ గ్రామపంచాయతీ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వన మహోత్సవ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రజలందరూ గ్రామాలలో తమ తమ వ్యవసాయ బావులు , స్థలాల్లో ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్, కార్యదర్శి కందుల నాగరాజు, బిల్ కలెక్టర్ చింతల బాబు, మరియు కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ నిర్మాణానికి భూమి పూజ

**కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ బొడ స్వామి**

నల్లగొండ ఆగస్టు 7(ప్రజా జ్యోతి)

ఎస్సి డిపార్ట్ మెంట్ కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు గాదెపాక ఆంజనేయులు తన స్వగ్రామం చెల్మెడలో నిర్మించ తలపెట్టిన నూతన గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నల్లగొండ జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి చేత కొబ్బరి కాయ కొట్టి పూజ జరిపించారు.ఈ కార్యక్రమంలో ఎస్సి డిపార్ట్మెంట్ జిల్లా ఉపాధ్యక్షులు లింగయ్య , జిల్లా కన్వీనర్ చలి చీమల యాదయ్య గ్రామ శాఖ నాయకులు, మండల నాయకులు జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

**65 లక్షల విలువ చేసే 250 కిలోల గంజాయి పట్టివేత**

**రెండు కార్లు 6 సెల్ ఫోన్లు సీజ్**





చిట్యాల ఆగస్టు 7(ప్రజాజ్యోతి ప్రతినిధి):

ఆంధ్ర ప్రదేశ్ నుండి ఢిల్లీ కి అక్రమంగా గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర గంజాయి ముఠా ను అరెస్ట్ చేసిన పోలీసులు. చిట్యాల పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పి శివరాం రెడ్డి మాట్లాడుతూ గంజాయి తరలిస్తున్న నిందితుల నుండి 65 లక్షల విలువ చేసే 250 కిలోల గంజాయి తో పాటు రెండు కార్లు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం సుమారు కోటి రూపాయలు విలువ చేసే వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది తెలిపారు. నిందితులు మొనిస్, బబ్లు, నూర్ మొహమ్మద్, జమీల్, మంగల్, భాన, కన్హాయి బుధవారం చిట్యాల ఎస్సై రవి కుమార్ తన సిబ్బంది కలిసి పట్టణం లో పెట్రోల్లింగ్ విధులు నిర్వహిస్తుండగా తెల్లవారుజామున విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు గా వెళ్తున్న ఒక హెూండా సిటీ కారు లో సుజన థియేటర్ సమీపం లో రోడ్డు పక్కన అనుమానస్పదంగా ఉన్న కారు దగ్గరికి పోలీసులు కారు వద్దకు వెళ్లి కారు లో ఉన్న ముగ్గురు వ్యక్తులను కిందికి దించి ఇక్కడ ఎందుకు ఉన్నారు అని వివరాలు అడుగుచుండగా అప్పుడు ముగ్గురు పారిపోవడానికి ప్రయత్ని%శీ%చగా అందులో ఒకర్ని పట్టుకోవడం జరిగింది మిగిలిన ఇద్దరు పారిపోయారు. అదే సమయం లో పైలట్ చేస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు అక్కడికి రావడం తో అది కూడా వీరిదే అని ఆపుటకు ప్రయత్నించగా పోలీస్ సిబ్బంది మీదకు కారు తోలుచుండగా అట్టి కారు ను వెనుక నుండి పోలీసులు లాటి తో కొట్టగా కారు వెనుక అద్దం పగిలిపోయింది. పట్టుపడిన వ్యక్తి ని విచారించగా మేము గంజాయి ని తిస్కోని పోతున్నాము అని చెప్పటం జరిగింది. వెంటనే నార్కట్పల్లి సీఐ నాగరాజు కి తెలపగా సిబ్బంది తో వచ్చి చుట్టుపక్కల పోలీస్ స్టేషన్ ను అలెర్ట్ చేయటం జరిగింది. మరొక కారు ను ఎస్సై కట్టంగూర్ సమాచారం మేరకు తన పోలీస్ స్టేషన్ పరిధి లో గుర్తించటం జరిగింది. కారు ను నేరస్తుడు కూడా ధ్రువికరించటం జరిగింది. దీంతో అనుమానం వచ్చి ఆపి ఉన్న కారు ను తనిఖి చేయగా అందులో ఎక్కువ మొత్తం లో గంజాయి ఉండటం తో పట్టుబడి నిందితుని గంజాయి, పారిపోయిన వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకోగా ఢిల్లీ లో ఉన్న కాశ్మీర్ గెట్ వద్దకు పిలిచి ఆంధ్ర ప్రదేశ్ నుండి గంజాయి తిస్కోని రావాలి అని అందుకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు ఇస్తాను అని చెప్పి వారందరికి మూడు కార్లు స్విఫ్ట్ డిజైర్,మారుతీ సియాజ్, హెూండా సిటీ ఇవ్వగా, మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర ఆదేశాల మేరకు ఆరుగురు వ్యక్తులు ఇట్టి మూడు కార్లలో ఢిల్లీ నుండి రోడ్డు మార్గం గుండా ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర మీదుగా తెలంగాణా రాష్ట్రము లోకి ప్రవేశించి అక్కడి నుంచి ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న అనకాపల్లి ప్రాంతానికి వెళ్ళగా అక్కడ మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర ముందే చెప్పి ఉంచిన గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన గంజాయి ని అట్టి ఆరుగురు వ్యక్తులు రెండు కార్ల లో నింపుకొని ఒక కారు అట్టి రెండు కార్లకు పైలట్ గా తిరిగి మూడు కార్లు అక్కడి నుంచి రోడ్డు మార్గం లో ఢిల్లీ కి చేరుకొని అక్కడ మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర ఆదేశాల మేరకు మూడు కార్లను ఒక పార్కింగ్ స్థలం లో వదిలేసి ఆరుగురి లో నలుగురు వ్యక్తులు అక్కడి నుంచి వెళ్ళిపోగా తదుపరి మిగిలిన ఇద్దరు బబ్లు అలియాస్ బబ్బు నగర్, జమీల్ కాశ్మీర్ గేటు మరియు అక్షర ధాం వద్ద గుర్తు తెలియని వ్యక్తులకు మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర ఆదేశాల మేరకు గంజాయి ని అమ్ముతారు. వీరు ఇలా గత కొంత కాలంగా ఇట్టి పనులు చేస్తూ ఎప్పటి లాగే ఈనెల 1న రోజున ఢిల్లీ నుంచి మూడు కార్లలో రోడ్డు మార్గం లో ఈనెల 5 న అనకాపల్లి సమీపం లో ని ఒరిస్సా బోర్డర్ లో సుమారు 500 కేజీల గంజాయి ని కొనుగోలు చేసి హెూండా సిటీ కార్ లో 250 కేజీలు మారుతీ సియాజ్ కారు లో 250 కేజీలు నింపుకొని బుధవారం నాడు బయలుదేరి తెల్లవారుజామున చిట్యాల పట్టణం లోని సుజన థియేటర్ సమీపం లో పోలీసులు హెూండా సిటీ కారు తో 250 కేజీల గాంజా, పైలట్ చేస్తున్న మారుతీ డిజైర్ కారు పట్టుబడి చేయటం జరిగింది. ఈ విషయమై చిట్యాల పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి పట్టుబడిన నూర్ మొహమ్మద్ రిమాండ్ కు పంపించడం జరిగింది అని తెలిపారు. ఈ కేసును చేదించిన పోలీసులను సీఐ నార్కట్పల్లి సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ మామిడి రవి కుమార్, హెడ్ కానిస్టేబుల్ మల్లేష్, మొహసిన్ పాషా, కానిస్టేబుల్ వెంకన్న,రాజేష్, మహేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# చేనేత కుటుంబాలను సన్మానించిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ సభ్యులు

భువనగిరి,ఆగస్ట్ 7(ప్రజాజ్యోతి)

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భువనగిరి కు చెందిన,చేనేత కార్మికులను ఘనంగా సన్మానించిన డా.పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి అధ్యక్షులు,మాజి అధ్యక్షులు, డా.ఎంపల్ల బుచ్చి రెడ్డి ఈ సందర్భంగారోటరీ క్లబ్ అధ్యక్షులు మరియు సభ్యులు మాట్లాడుతూ,జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు నా యొక్క శుభాకాంక్షలు,చేనేత కార్మికులు ఇంద్రియాలను కూడగట్టుకొని వస్త్రాలను తయారు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇక్కత్ వస్త్రాలకు కళకు ప్రపంచంలోనే ప్రసిద్ధిగాం చిందన్నా రు.ఫ్యాషన్ కు తగ్గట్టుగా వస్త్రాలు తయారు చేస్తే మార్కెటింగ్ బాగా పెరుగుతుం దన్నారు.ప్రపంచ సుందరీమణులు పోచంపల్లి సందర్శించినప్పుడు,వారు మన వస్త్రాన్ని ధరించడం వల్ల మార్కెట్ పెరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జ్ఞాన ప్రకాష్ రెడ్డి,కొమ్మిడి రవీందర్ రెడ్డి,పకీర్ కొండల్ రెడ్డి హ్యాండ్లూమ్ రికార్డ్ క్లాత్ అండ్ యారన్ మర్చంట్,అసోసి యేషన్ అధ్యక్షులు దిడ్డి సత్యం,వారి కుటుంబ సభ్యులు,క్లబ్ డైరెక్టర్,బద్దం శ్రీనివాస్ రెడ్డి,రోటరీ క్లబ్ ఆఫ్,భువనగిరి క్లబ్ డైరెక్టర్ దొంత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**చింతలపాలెం, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో భూపాల్ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన గంటలోపే ముర్రు పాలు ఇవ్వాలని, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పోషణకు ఉపయోగపడతాయని తెలిపారు. తల్లిపాల వల్ల శిశువులకు జీర్ణశక్తి మెరుగవుతుందని, వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అదనపు పోషకాహారం అందించాలని, రెండేళ్ల వరకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యంగా పెరుగుతారని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎమ్ శేషయ్య, పంచాయతీ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, మేరీ, డాక్టర్ వినయ్ కుమార్, ఏఎన్ఎమ్ కళ్యాణి, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, వివోఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

## మూడు రాష్ట్రాల్లో ఇడి సోదాలు

**న్యూఢిల్లీ,**

రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జిఎస్‌టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు- సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి.

# దళిత యువకుడిపై దాడి కేసు

## నిందితులను పట్టుకున్నట్లు డిఎస్పీ వెల్లడి

**తిరుపతి,**

తిరుపతిలో దళిత యువకుడు పవన్‌పై దాడి చేసిన వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులను అదుపులోకి తీసుకున్నట్టు- తిరుపతి ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు. తిరుపతిలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. అనిల్‌రెడ్డి భూమన కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా 'ఎస్‌వీపీ బైక్ రైడర్స్ అండ్ రెంటల్స్' పేరుతో కార్యాలయం ఉంది. ఇక్కడ పవన్ అనే యువకుడు బైక్ రెంట్‌కు తీసుకుని కొంతకాలంగా అద్దె చెల్లించడం లేదు. బైక్ తిరిగి ఇవ్వలేదు. పవన్ కోసం గాలిస్తుండగా తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద అనిల్‌కు తారసపడ్డాడు. అక్కడి నుంచి పవన్‌ను అనిల్‌రెడ్డి, జగ్గారెడ్డి అలియాస్ జగదీష్, దినేశ్‌లు ఎస్‌వీపీ రెంటల్స్ కార్యాలయానికి తీసుకొచ్చి చితకబాదారు. దాడి చేస్తుండగా తీసిన వీడియోలను పవన్ తండ్రికి పంపించారు.

# జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**చండూరు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)**

చేనేత జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని చండూరు పట్టణంలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. చండూరు పట్టణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం,జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం చండూరు పట్టణంలోని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలను వేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చేనేత కార్మికులు అంతా ఐక్యంగా ఉండాలని,చట్టసభల్లో అంటే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోటీ చేసే మన అభ్యర్థులకు పార్టీలకతీతంగా అండగా ఉండాలని వారి గెలుపుకు కృషి చేయాలని తద్వారా మన సమస్యలను పరిష్కరించుకోవచ్చని, పద్మశాలి జాతిపిత ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగా ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు పులిపాటి ప్రసన్న,గౌరవ సలహాదారులు మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు,ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం,ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం,ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ గుంటి వెంకటేశం,గంజి యాదగిరి, దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్ ,మాజీ కౌన్సిలర్



సన్ షైన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడి వెంకన్న ,ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు,చేనేత పరిరక్షణ సేవా సమితి గౌరవాధ్యక్షులు రాపోలు ప్రభాకర్,అధ్యక్షులు చెరిపెల్లి క్రిష్ణ,గౌరవ సలహాదారులు ఏలే శ్రీనివాసులు,సభ్యులు సంగెపు శ్రీనివాసులు, రాపోలు జగదీష్,కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు తిరందాసు శ్రీను,ఉపాధ్యక్షులు జూలూరు వెంకటేశం,బొల్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి దుస్స గణేష్,సహాయ కార్యదర్శులు కర్నాటి శ్రీనివాసులు, గుర్రం రాము, ప్రచార కార్యదర్శిసంగేపు మల్లేష్, కార్యవర్గ సభ్యులు గుంటి యాదగిరి, జూలూరు మల్లేష్, ఏలె గణేష్,చెరిపల్లి నరేష్ చెరిపెల్లి రాఘవేంద్ర పద్మం పవన్, మార్కండేయ యువజన సంఘం సలహాదారులు గంజి బిక్షం, చిట్టిప్రోలు మహేష్,అధ్యక్షులు గంజి గంగాధర్,ఉపాధ్యక్షులు కలిమికొండ కిరణ్, ప్రధాన కార్యదర్శి, గంజి అశోక్ కోశాధికారి,చిలుకూరి మణికుమార్,సభ్యులు కర్నాటి రవి,చేనేత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి..బహుజన బీసీ రాజ్యం రావాలి

**- బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు**

**భూదాన్ పోచంపల్లి, అగస్ట్ 07 (ప్రజాజ్యోతి)**

పద్మశాలీలకు రాజకీయపరమైన ప్రాతినిధ్యం లేకపోతే మన బతుకులు మారడం అసాధ్యమని కావున పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని బహుజన బీసీ రాజ్యం రావాలని బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో 11వ జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని 30 మంది చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హాజరై మాట్లాడుతూ మన ఓటు మనకు ఆయుధం అప్పుడే మన హక్కుల్ని మనం సాధించుకుంటామని అందుకు పద్మశాలీలు అందరూ కలిసి రావాలని బహుజన బీసీ రాజ్యం కోసం ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పద్మశాలి కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు





మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ సీత శ్రీరాములు భారత లవకుమార్ యెన్నం శివకుమార్ భోగ భానుమతి విష్ణు మెరుగు శశికళ పద్మశాలి కార్మిక సంఘం కార్యవర్గం సభ్యులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్స్ బీసీలకు అమలు చేయాలి.

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.**

**రామన్నపేట ఆగస్టు 7 ప్రజా జ్యోతి.**

రామన్నపేట పట్టణ కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహిం చిన నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పేరిట ఆనాటి రోజులుగుర్తుకు వస్తున్నాయి. ఆకలిచావులు, యూరియా కోసం రైతులు చెప్పులు లైన్లో పెట్టిన ఇందిరమ్మ రాజ్యం తెలంగాణలో మళ్లీ రాజ్యమేలుతోంది. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు రైతులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేశారు ఎన్నికల తరువాత హామీలు అమలు చెయ్యలేక చేతులెత్తేశారు. అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కింది. రాష్ట్ర ఆదాయమంతా ఆంధ్రా నాయకులకే దోచిపెడుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యేనే చెప్పారు. రేవంత్ రెడ్డి కమిషన్ల కక్కుర్తితో రాష్ట్రం దివాలా తీసింది. చంద్రబాబు నాయుడు డైరెక్షన్ లోనే సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నాడు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ సర్కార్ బీసీలను నమ్మించి తడిగుడ్డతో గొంతు కోస్తున్నది. కావాలనే మొదటి నుంచి ఏదో ఒక తిరకాసు పెడుతు కాలయానప చేస్తున్నారు. రిజర్వేషన్ల అమలుకు కీలకమైన కులగణన సర్వే మొదలు బిల్లులు, తాజా ఆర్డినెన్స్ వరకు ఉద్దేశపూర్వకంగా అన్నింటిని ఏదో ఒక వివాదంలో పడవేస్తున్నది. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం కాంగ్రెస్‌కు ఇష్టం లేకపోవడమే అందుకు కారణమని స్పష్టంగా తెలుస్తోంది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద ఉండగానే ఇటీవల ఆర్డినెన్స్ తీసుకురాగా, ఇప్పుడు ఆ ఆర్డినెన్స్‌ను పక్కనపడేసి, రాజకీయ లబ్ధి కోసం బిల్లుల0 ఆమోదం పేరిట లో ఢిల్లీ టూర్ డ్రామాకు తెరదీయడమే ప్రత్యక్ష తార్కాణం. కులగణన తప్పిదాలపై అధికార కాంగ్రెస్ పార్టీ నేతలే ప్రభుత్వాన్ని నిలదీశారంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం గవర్నర్ కు పంపిన ఆర్డినెన్స్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు మాత్ర . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖమ్మం పాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, భీమవరం సుధీర్ బాబు, గొరిగే నరసింహ ,పున్న వెంకటేశం, ఎండి అమర్, మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య ,జిల్లా నాయకులు బందుల రమేష్, ఎస్.కె చాంద్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిరియాల వెంకటేశం ,బొడ్డు ఆలయ, కేస వీరస్వామి, ఆవుల నరేందర్, ఎడ్ల రామచంద్ర రెడ్డి ,ఎండి అజాజ్, బొడ్డుపల్లి రాజు, లవణం ఉపేందర్, పులిపలుపుల వీరస్వామి, ఎండి మోసబ్ ,నల్ల సైదులు, బాసాని రాజు, నోముల లింగస్వామి, కర్రీ శీను, రేమిడాల వెంకన్న ,కుక్క సాయి ,వంగాళా బాబు, గట్టు నరేష్ ,తదితరులు పాల్గొన్నారు. 2

